స్కెచ్ :

# ★ ఆమె ★

జీవితంలో ఆమె ఆలోచన లేని క్షణం లేదు. ఆమెలో ఏ మహత్తర శక్తులునన్నలా ; ప్రేరేపింపచేశాయో అదైతే నాకు తెలీదు కాని, నా మనసు నేను, నాలోని ప్రతిఅణువూ ఆమెను ఆరాధిస్తూనే కాలం గడుపు కొంటున్నాయి. ఆమె ఎంతటి బలీయమైన ప్రేమ శృంఖలాలను నా పై కసిగా విసిరిందో–

... నే నిందులో బందీనై పోయాను లేకపోతే —

చిరుగాలి సరదాగ పరుగెత్తుతుంటే
నేనెందుకు ఉలిక్కి పడతాను?–
సెలయేటి గలగల ధ్వనుల్లో కిలకిల
నవ్వినట్లు నేనెందుకు భ్రాంతిచెందు
తాను?–
ఒంటరిగా నాగదిలో, ఆలోచనల
మదిలో ఉద్రేకపూరితుడ్ని ఎందు
కవుతాను?–
వెన్నెల చల్లగా క్రిందికి జల్లుగా
పారుతుంటే బాధతో నేనెందుకు
ముడుచుకు పోతాను?–

ఇంకా ఇలాంటి ఎన్ని అనుభూతుల్లోనో చిత్ర విచిత్రంగా నా మనసెందుకు మారుతుంది.! ఆమె జడలోని సుగంధాల పువ్వు,–ఆమె అధరాలపై విరిసేనవ్వు, ఆమె ప్రతి కదలికలోని సుందరత్వమూ, ఆమె నిశ్చల ప్రేమవాహినిలోని అమరత్వమూ వీటన్నిటిని తలచుకొంటూ నేనెందుకు మురిసిపోతాను? ఆ అనుభూతులు నన్నెందుకు కలవర పెడుతున్నాయి.

ఆమె ఏనాడూ నాకు 'ప్రేమ'కు నిర్వచనం చెప్పలేదు అయితే ఆమె నా ముందు నుంచున్నప్పుడు, నా కళ్ళల్లోకి అదేవిధంగా చూసినప్పుడూ, నాలోమాట్లాతున్నప్పుడూ, నాకు

"శ్రీ వాణి"

తన మృదు మధురాధరమ్ములు అందించే టప్పుడూ, నా హృదయం మీద తలపెట్టి మత్తుగా, మగతగా సోలిపోయినప్పుడూ, వెయ్యి వీణలు మీటి, లక్షస్వరాల మాధుర్యాన్ని నాటి, కోటిభావాలు రేకెత్తించేలా నా ముందు తనగానాన్ని వినిపించేటప్పుడూ,—నాకు ఆ ప్రేమ యొక్క ఆదంత్యాలూ అవగాహనఅయినట్లు, ఆ 'ప్రేమ' అనేది మా ఇద్దరి కొరకే సృష్టించినట్లూ, మేమే అనుభవించేటట్లూ, హిమాలయ పర్వతాన్ని అధిరోహించి జెండా ప్రతిష్ఠాపించినపుడు "టెన్సింగ్ నార్కే" పొందినంత గర్వాన్ని, ఆనందాన్ని, అనంతమూ అగాధమూ అయిన సముద్రాన్ని ఈది ప్రపంచంలో ఎవ్వరూ సాధించలేని దానిని నేను సాధించినట్లు, అదోరకమైన నిండుదనంతో, తృప్తితో గర్వంతో ఊగి పోయే వాడిని.

ఆమెను చూసిన ప్రథమ క్షణంలోనే నేనామెను ప్రేమించలేదు. అలా ప్రేమించివుంటే ఆ ప్రేమ యింత గాఢంగా రూపొంది వుండేది కాదు. ఆమెను ఆరోజు చూచాను. చూస్తూనే వున్నాను. ఆరోజంతా నా హృదయాంతరాళాల్లో ఆమె సుందరరూపాన్ని రంగురంగుల కుంచెలతో చిత్రకారుడు చిత్రించుకొన్నట్లు చిత్రించుకొన్నారు.

ఆ రోజే కాదు. ఆమెలోకి, ఆమె కళ్ళల్లోకి, ఆమె గుండెల్లోకి, ఆమె హృదంతరాళాల్లోకి ఈనాడూ చూడగలను. ఎన్ని గంటలయినా ఎన్ని రోజులయినా, ఎన్ని తరాలయినా, ఎన్ని యుగాలైనా— ఆ కోరికకు అంతులేదు. హద్దులేదు.

ఆమెను పొందడానికి సకల సంపదలతో తులతూగే సామ్రాజ్యాన్ని కానీ, కనీసం నా సర్వస్వాన్ని కాని ధారపోయలేదు. ఆమెపై నాకున్న ప్రేమను నిరూపించుకోడానికి ఏ అమరమహల్‌నూ నేను కట్టించలేదు. ప్రాణాన్ని తృణప్రాయంగా బలి చెయ్యనూలేదు. నా ధీరవీరత్వాన్ని ప్రదర్శించనూలేదు. వీటిల్లో ఏ ఒక్కదాన్ని ఆచరించాలన్నా నాకా శక్తిసామర్థ్యాలు వున్నాయా ? అని నన్ను నేను ప్రశ్నించుకోలేదు— అసలు నాకా ఉద్దేశ్యాలు, ఆ భావాలు లేవు. వాటిలో ఏ ఒక్కదాన్ని ఆచరించినా ఈ మా ప్రేమ

(తరువాయి 20 వ పేజీలో)

మైన ఈ భూమిమీదకు వచ్చి నా ప్రక్కన నిలబడింది. ఎంతో కాలం తరవాత జీవులా కిచెలా వెలిగే ఆ నేలనీడ- భీకరమైన ఏకాంతపు అంధకారంలో- మృత్యుఘోషలా గర్జించే ఇంత రాత్రివేళ నా సరసన నిల్చుందా మని సురబాల ఒంటరిగా వచ్చింది. నా జీవన స్రవంతి లోలోన సుడిహోరంగా తేలుతూ వస్తున్న యీ మొగ్గ ఒక్కసారిగా యీ మృత్యుకెరటంలా- తేల్చి నా కన్నులముందు నిలబెట్టింది. నా కోసమే నా ముందుకే వచ్చి నిలిచిన ఆ పూవు ఇంకెవరికోసమూ కాదు- నా కోసమే. ఇంకొక పెద్ద అలవస్తే- వస్తే- మా ఇద్దర్నీ నేలమట్టంగా తుడిచిపెడుతుంది. విడివిడిగా మేము కూర్చున్న ఈ గట్టుతో సహా మమ్మల్ని కలిపేసి మా ఇరువురినీ మృత్యువులో కలబోసి ఏకం చేస్తుంది

అంత పెద్ద అల- అంత భయంకరమైన అల- నిజంగా రాకుండుగాక, సురబాల తన భర్త ఇంట్లో-ఆ ఆనంద మందిరంలో సుఖంగా చిరకాలం బ్రతకాలి. ఇంటి పనుల్లో- కాలికీ చేతికీ పిల్ల లడ్డువస్తుంటె విసుక్కుంటూ చుట్టు పక్కాల సందడితో ఆమె హాయిగా ఉండాలి. ప్రకృతిచేసే విలయతాండవ కేళిలో ఈ రాత్రి, ఒకక్షణం- నా సరస నిల్చిన దివ్యానందాన్ని నెరమూర తీర్చించి సురబాల- ఆ పాటి అదృష్టం చాలు నాకు.

ఆ రాత్రి తెల్లవారిపోయింది. ఉప్పెన వెలిసింది. వరద తగ్గుముఖ పట్టింది. ఒక్క మాటైనా మాట్లాడకుండా సురబాల ఇంటికి తిరిగి వెళ్ళిపోయింది. ఊలుకూ పలుకూ లేకుండా తలవంచుకొని నేనూ వచ్చేశాను.

హైస్కూల్లో నా చిరుఉద్యోగం దొరక్క పోయినా, కనీసం హెడ్ గుమాస్తాగానైనా అవుదామనే ఆశతో వచ్చినవాణ్ణి- కనీసం గారిబాల్డీగానైనా కాలేకపోయాను. ముష్టి బడిలో చివరకిలా బడిపంతులుగా తయారై పోయాను. కాని- ఒక్కరాత్రి- అతి స్వల్ప వ్యవధిలో- నా బ్రదుకుని కాంతివంతం చేసింది.

ఆ ఒక్కరాత్రి- నా బ్రిదుకు పరమకోన్న ఇన్ని రేబవళ్ళలోనూ- ఆ రాత్రి ఒక్కటే- మరపురాని మహత్తరమైన అనుభవం ఆనందం కలిగించింది.

—(౦)—

## అగ్గిపిడుగు

(11 వ పేజీ తరువాయి)

మిన్నగ, వినోదాత్మకంగా నేత్రప ర్వంగా వుండేట్టు తీవ్రకృషి జరుపుతున్నారు.

జి. కె. మూర్తి మాటలు వ్రాసారు. సి. నారాయణరెడ్డి చాల చక్కటి పాటలు రాజన్ నాగేంద్ర వీనులవిందైన బాణీలు కూర్చారు. ట్రిక్ ఫొటోగ్రఫిలో అద్వితీయుడైన రవికాంత్ నగాయిచ్. కెమెరా మేకప్ భద్రయ్య.

ఈ చిత్రంలో నాయిక కృష్ణకుమారి ఇంకా నాగయ్య, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, జయంతి, రాజశ్రీ నటిస్తున్నారు ఇందులో రాజనాల,సత్య నారాయణ, దుష్టభూమికలు నిర్వహిస్తూన్నారు ఈ రెండుపాత్రలలో భిన్నత్వం వుంది. ఈ పాత్రలకు వారిద్దరు తమకు తామేసాటి అన్నట్లుగా మెలుగుబుదిద్దారు.

## ఆమె

(10 వ పేజీ తరువాయి)

లత యింతగా అల్లుకొని బలపడదని నా నమ్మకం.

ఆమె నాకేనాడూ దూరం కాదు- కాలేదు. ఒకవేళ అలా అయితే నేను జీవించలేను భావి అంతా భారం అవుతుంది. సుఖం దూరం అవుతుంది. ఆమెకోసం మునుల్లోనో బైరాగుల్లోనో కలసి సన్యసించి ఘోరతపస్సు చెయ్యలేను. అంతటి భక్తి శక్తి నాలో వుండి అవి రక్తి కడతాయని కూడా భావించలేను. అలాగని నేను బాధపడకుండా నిశ్చలంగా, నిర్వికారంగా- వుండలేను. నాలో బాధ మిగుల్చుకొంటాను. బాధపడతాను. ఎడారి గొంతు తడారి బాధపడే బాటసారిలా, అతని స్థితిలా, విలవిల్లాడిపోతాను. గుండె చిల్లులుపడితే ఆ నెత్తురు కక్కుస్తాను.

ఎడారిలో నిష్కారణంగా ఒక చుక్క మంచినీళ్ళిచ్చే దిక్కులేక బాటసారి ప్రాణం గిజగిజ కొట్టుకుంటూ అనంత విశ్వవాయువుల్లో లీనమైపోయింది.

కాని, ఆ ముహూర్తం నాముందు సాక్షాత్కరించింది అమృతకాశంలో- నా అనంత సుఖమైన సుఖం ఆమె రాకతో ఆమె చూపులో చేల్లా చెదురైంది- నాలో వెయ్యి విద్యుత్ ప్రవాహాలను ఆమె రేకెత్తించింది. నా కౌగిలిలో యిమిడిపోయింది.

ఆమె నా జీవన జ్యోతి !

ఆమె నా భావనకు జీవనం !